ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 02.06.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ ఆవిర్భావ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రాల్లో మంత్రులు, ప్రజా ప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రగతి నివేదికలు విడుదల చేశారు.

2. పెట్టుబడులకు గమ్యస్థానంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ – 2047 ప్రణాళికతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన ప్రధాన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

3. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

4. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈరోజు, రేపు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**CM - FORMATION DAY**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. ఆవిర్భావ వేడుకల్లో జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలనుద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 2047 వందేళ్ళ స్వాతంత్ర్య వేడుకల నాటికి, రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. పారదర్శక పరిపాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. వచ్చే పదేళ్ళలో రాష్ట్ర ఆర్థిక రంగాన్ని ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్ది, దేశంలో అగ్ర స్థాయిలో నిలిపేందుకు తెలంగాణ రైజింగ్-2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**సౌండ్ బైట్ – సిఎం రేవంత్ రెడ్డి**

మహిళలు, యువత, రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వివరించారు. కోటి మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా, కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయనున్నట్లు చెప్పారు. రైతు కూలీలకు ఏటా 12 వేల రూపాయల సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తొమ్మిది మందికి కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ముఖ్యమంత్రి ఈరోజు అందజేశారు. పురస్కారం అందుకున్నవారిలో ఎక్కా యాదగిరి రావు, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరి, దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి తరఫున వారి కుటుంబ సభ్యులు నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 19 మంది పోలీస్ అధికారులకు మెడల్ ఫర్ గ్యాలంట్రీ, 11 మంది కి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డు లను ముఖ్యమంత్రి అందించారు. బహుబాషా సాహితీ వేత్త నలిమెల భాస్కర్ కు కాళోజీ పురస్కారాన్ని ముఖ్యమంత్రి అందజేశారు.

(MSL)

**FLAG HOISTINGS**

కాగా, హైదరాబాద్ రాష్ట్ర రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శాసనమండలి ఆవరణలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ ఆవరణలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గన్ పార్కు వద్ద అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు. బీజేపీ కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కరీంనగర్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో  కేంద్ర మంత్రి బండి సంజయ్  జాతీయ జెండా ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్,  తెలంగాన భవన్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీశ్ రావుతో కలిసి మండలిలో విపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి జాతీయ

జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ కార్యాలయాల్లో జిల్లా ఇన్చార్జి మంత్రులు, ప్రజా ప్రతినిధులు జాతీయ పతాకాలను ఎగరవేశారు.

(DESK)

**KISHAN REDDY - BJP**

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత భావించించినప్పటికీ, బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి కానీ యువతకు రాలేదన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో కిషన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

(DESK)

**PRESIDENT, PM, HM GREETINGS**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోందని రాష్ట్రపతి అన్నారు. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని తన సందేశంలో రాష్ట్రపతి పేర్కొన్నారు.

(DESK)

**KHAMMAM –BHATTI VIKRAMARKA**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

బైట్ – భట్టి విక్రమార్క

(PTC)

**KARIMNAGAR – SRIDHAR BABU**

కరీంనగర్ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో  జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు పాల్గొని జాతీయ పతాకాన్ని ఎరగవేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక సాధికారతకు, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లాలోని 2 వేల 626 స్వయం సహాయక సంఘాలకు 785 కోట్ల ఋణాలను మంజూరు చేశామన్నారు.

(PTC)

**KOTHAGUDEM - THUMMALA**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని  అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కొత్తగూడెం

శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి. పాటిల్, పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

(PTC)

**MULUGU - SEETHAKKA**

ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు స్టేడియంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయితీ రాజ్ శాఖ మంత్రి  ధనసరి అనసూయ  సీతక్క జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రాన్ని భారత దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు తెలంగాణ రైజింగ్-2047 విజన్ తో  ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సౌండ్ బైట్ – సీతక్క

(PTC)

**SIDDIPET – PONNAM PRABHAKAR**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బీసీ, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... తెలంగాణ అన్ని రంగాల్లో దశ దిశల వెలుగులు విరాజిమ్ముతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

(PTC)

**MAHABOOBNAGAR - JUPALLY**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో.... ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగురవేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

(PTC)

**JAGITYALA – LAXMAN KUMAR**

జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లోప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కలెక్టర్ బి సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... జగిత్యాల జిల్లా అన్ని రంగాల్లో ఆర్థికాభివృద్ధి లో శరవేగంగా ముందుకు సాగుతోందని అన్నారు.

బైట్... అడ్లూరి లక్ష్మణ్ కుమార్

(PTC)

**NAGAR KURNOOL – CHINNA REDDY**

నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

బైట్.. చిన్నారెడ్డి

(PTC)

**ASIFABAD – BANDA PRAKASH**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

బైట్.. బండ ప్రకాష్

(PTC)

**RAINS**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈరోజు, రేపు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇవాళ నారాయణపేట, వనపర్తి, గద్వాల, నల్లగొండ, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, జనగాం, ఖమ్మం జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రేపు ములుగు, కొత్తగూడెం, యాదాద్రి, వికారాబాద్, నారాయణపేట, వనపర్తి, గద్వాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది.

(PN)